జీవన వృక్ష ట్రస్ట్ ఆధ్వర్యంలో జామ మొక్కల పంపిణీ

విశాలాంధ్ర - రోలుగుంట : రోలుగుంట మండలం నిండుగొండ ఎంపీయూపీ స్కూల్లో జీవన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోరుప్రోలు రమణబాబు, పీఏసీఎస్ చైర్మన్ సుర్ల బాబులు నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బందికి ఉచిత జామ మొక్కలు పంపిణీ చేశారు. స్కూల్ చైర్మన్ సత్య వేణి చేతుల మీదుగా మొక్కలు అందించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు అన్నారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్.రవివర్మ, వీఆర్ఏ శివ, వీఆర్వో నూకరాజు, ట్రస్ట్ కార్యదర్శి గోరా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తు తరాలకు పచ్చదనం అందించే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

విద్యుత్ చార్జీలు తగ్గిస్తున్నాం : ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - కే.కోటపాడు : ఈ నవంబర్ నుండి విద్యుత్ వినియోగదారులకు అదనపు ఛార్జీలు తగ్గిస్తున్నామని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బుధవారం ఈ మండలం చౌడువాడలో రూ. 2.49 కోట్లతో సీసీ రోడ్డు పనులు శంకుస్థాపన రూ. 3. 65 కోట్లతో 33 / 11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో విద్యుత్ వినియోగదారులకు రకరకాల చార్జీలతో వడ్డింపులు ఉండేవని అన్నారు. వీటిని క్రమంగా తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రోజురోజుకు లో వోల్టేజ్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా విశాఖ డిస్కం పరిధిలో ఉన్న 11 జిల్లాల్లో 259 కోట్లతో 69 సబ్ స్టేషన్లను నిర్మించడం జరిగిందన్నారు. ఒక్క అనకాపల్లి జిల్లాలోనే పది సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసామన్నారు. గ్రామాల్లో అత్యధికంగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రస్తుతం డిస్కం పరిధిలో 6 వేల అగ్రికల్చర్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకంలో ఎక్కువమంది చేరాలన్నారు. విద్యుత్ సమస్యలు తీరాలంటే ప్రతి ఒక్కరూ రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకో వాలన్నారు. 20 వేల ఎస్సీ ఎస్టీ గృహలకు సోలార్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా పెన్షన్ల కోసం 35 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. చదువుకునే విద్యార్థుల కోసం పదివేల కోట్ల రూపాయలు, 16,300 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం సామాన్య విషయం కాదన్నారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జిల్లాలో అత్యధిక పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ వెనుకబడిన మాడుగుల నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని అన్నారు. సమావేశంలో చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ఎమ్మెల్సీ చిరంజీవి రావు జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఏపీ ఈపీడీసీఎల్ ఎండి ఉమ్మడి పృథ్వీతేజ్ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు భత్తుల తాతయ్య బాబు పివిజి.కుమార్ స్థానిక సర్పంచ్ దాడి ఎరుకునాయుడు తదితరులు మాట్లాడారు. అంతకుముందు గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో మంత్రి ఎమ్మెల్యేలు అధికారులకు ఘనస్వాగతం పలికారు. అధిక సంఖ్యలో కూటమి కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుడివాడలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలం లోని గుడివాడ గ్రామపంచాయతీ పరిధిలోని ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు హెల్ప్ ఫుల్ హాండ్స్ సామాజిక వారిధి స్వచ్ఛంద సంస్థ మరియు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామ చుట్టుపక్కల ప్రాంతాల వారు కంటి పరీక్షలు చేయించుకున్నారు. 90 మంది కంటి వరకు పరీక్షలు చేయగా 35 మందికి కంటి ఆపరేషన్ చేయాలని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లపరాజు వెంకటరాజు, స్థానిక పెద్దలు బొట్టా వరహాలు రమణమూర్తి, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఏ .రమణ, శంకర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పుట్టినిల్లు ఈ కూటమి ప్రభుత్వం

బొడ్డేడ జోగి నాయుడు

విశాలాంధ్ర - అనకాపల్లి : జీవీఎంసీ80వ వార్డు అంబేద్కర్ నగర్‌లో బుధవారం డ్వాక్రా మహిళలతో కూటమి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి విశాఖ అర్బన్ ఉపాధ్యక్షులు 12వ క్లస్టర్ ఇంచార్జ్ బి.యస్.ఎం.కె. జోగినాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహి ళలను ఉద్దేశించి జోగి నాయుడు మాట్లాడుతూ. దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడిన ఏకైక పార్టీ టీడీపీ అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానస పుత్రిక మహిళలతో ఇంటికొకరి చొప్పున డ్వాక్రా సంఘాలు ఏర్పాటుచేశారని మహిళలను చిన్నచూపు చూసే స్థితి నుండి ఇంటిని నడిపే పరిస్థితికి తీసుకు వచ్చింది చంద్రబాబు అని మహిళల కోసం వినూత్నమైన కార్య క్రమాలు చేపట్టి లక్షల మంది మహిళల జీవితాలు బాగున్నాయంటే అది టీడీపీ చొరవ అని జోగినాయుడు చెప్పారు.కట్టెల పొయ్యిలతో ఇబ్బంది పడే పరిస్థితుల్లో మహిళలకు దీపం పథకం ద్వారా వంటగ్యాస్ అందించిన ఘనత చంద్రబాబు అని మహిళలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతుంటే ఆత్మగౌరవం పేరిట ప్రతి ఇంటికి మరుగు దొడ్లు కట్టించారని ఒంటరి మహిళలకు పెన్షన్ స్కూలుకు వెళ్లడానికి ఆడపిల్లలు ఇబ్బందులు పడుతుంటే ఆడపిల్లలందరికీ సైకిళ్లు ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు పసుపుకుంకుమ,అన్న అమృతహస్తం,తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్, బాలామృతం, పెళ్లికానుక, సామూహిక సీమంతాలు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన సృష్టికర్త చంద్రబాబు అని జోగినాయుడు అన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చేన వెంటనే బాబుకి సూపర్ సిక్స్ లో భాగంగా మహాశక్తి పథకం కింద మహిళలకు పెళ్లికి వందనం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు రాష్ట్ర మంతట ఎక్కడికి వెళ్ళినా మహిళలకు ఉచిత బస్సు ఎలా ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ఒక చంద్రబాబుకు దొఎలా ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ఒక చంద్రబాబుకు దోక్కుతుందని జోగి నాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు కర్రి మల్లేశ్వరరావు శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేడ మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవాడ రాజు, దూలం రాంప్రసాద్, మర్రా జోగారావు, బుద్ద మహాలక్ష్మి నాయుడు, ఆర్పీలు మహిళలు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం అనకాపల్లిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి మొక్కలు నాటి జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా మొక్కలు నాటి జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టు యూనియన్ ఆవిర్భావం సందర్భంగా మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భీమరశెట్టి వెంకటేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఛాంద్ బాషా, యూనియన్ నాయకులు బి. కొండలరావు, కోరిబిల్లి గణేష్, ఎం. గంగాధర్, పి. రామారావు, వై. నాగు, సురేష్, నటరాజ్, కుమార్, జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నూకాంబిక సన్నిధిలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారిని బుధవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఆయనకు మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీలు (గొల్ల బాబు) ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ఆయనను ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలు అందజేశారు. మంత్రితోపాటు పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, మాడుగులు శాసన తసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, ఆలయ సహా కమిషనర్ కే ఎల్ సుధారాణి, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పాలిమేర స్వాతి, మారిశెట్టి శంకర్రావు,కాంద్రేగుల రాజారావు ,మజ్జి జానకి, కొడుకుల శ్రీకాంత్,వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి,కూటమి పార్టీ నాయకులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు. బిపి ఈపిడిసిఎల్ సర్కిల్ కార్యాలయ భవన సముదాయానికి శంఖుస్థాపన రూ.5.50 కోట్ల రూపాయలతో పట్టణం లో నిర్మిస్తున్న ఎపిఈపిడిసిఎల్, అనకాపల్లి సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయ భవన సముదాయానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, ఎస్ఇజి. ప్రసాద్ పాల్గొన్నారు.

బోరుకు మరమ్మతులు చేపట్టాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని వెంకటనగరం శివారు రాజానగరం సముద్ర తీర ప్రాంతానికి వెళ్లే దారిలో ఉన్న బోరుకు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామ మాజీ సర్పంచ్ చోడిపిల్లి శ్రీనివాసరావు కోరారు. గత ఆరు నెలలుగా బోరు మరమ్మతులకు చేరుకున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోలేదని తెలిపారు. అధికారులు స్పందించి బోరుకు మరమ్మత్తుపరులు చేపట్టి తాగునీరు అందించాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ ను వివరణ కోరగా తుఫాను కారణంగా బోరుకు మరమ్మత్తులు చేయలేదని, మరమ్మత్తులు చేపట్టి తాగునీరు అందిస్తామని తెలిపారు.

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర - చోడవరం : నవంబర్ 05, స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ నిర్వహణలో బుధవారం చోడవరంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. సుమారు 18 కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 535 హాజరు కాగా, వారిలో 252 మంది కంపెనీలకు ఎంపికయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు స్థానికంగా ఆయా కంపెనీలతో మాట్లాడి ఇంటర్వ్యూలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గోవిందరావు, ఎం.పీ.డీ.వో ఆంజనేయులు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, మాజీ జెడ్పిటిసి కె. మత్స్యరాజు, యువ నాయకుడు సకురు కోటేశ్వరరావు, నేమాల హరి పాల్గొన్నారు.

స్వదేశీ వస్తువులనే వినియోగించాలి

భాజపా జిల్లా ఉపాధ్యక్షులు పట్టాభి ప్రసాద్

విశాలాంధ్ర- సబ్బవరం : ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు స్వదేశీ వస్తువులను ప్రతి ఒక్కరూ వినియోగించాలని భాజపా జిల్లా ఉపాధ్యక్షులు పట్టాభి ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు గొంప నరసింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ప్రతీ ఇంట స్వదేశీ . ఇంటింటా స్వదేశీ అనే గోడపత్రులు కరపత్రాల ను ఆయన ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశంలోని విలువైన వస్తువులు ఎన్నో తయారు చేస్తున్నారని వాటిని కొనుగోలు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. గొంప నర్సింగరావు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.రేపటి నుంచి మండలంలో ప్రతి గ్రామంలో గడపకు బిజెపి శ్రేణులు వెళ్లి ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువుల వినియోగించాలి అది మన దేశ స్థిర ఆర్థిక శక్తికి మూలమని ఆయన మాటగా చెబుతూ ఈ గోడ ప్రతులను కరపత్రాలను ప్రతి ఇంటికి అందించాలని కోరారు. ఈ కార్యక్రంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామునాయుడు,ప్రధాన కార్యదర్శులు స్వామి చక్రవర్తి, పిచ్చేటి అప్పారావు,ఉపాధ్యక్షులు దేముడుబాబు, శ్రీను, రాముడు, ఎస్సీ మోర్చా గోటివాడ సామ్రాట్, అప్పారావు, కార్యదర్శులు, మోహన్, ప్రభుకుమార్ పాల్గొన్నారు.

మూలపేట గ్రామంలో చెత్త కుండీలు ఏర్పాటు

విశాలాంధ్ర - మునగపాక : మండలంలో మూలపేట గ్రామంలో పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో కొన్ని ముఖ్యమైన ప్రదేశాల్లో రోడ్లపై చెత్త వేయకుండా చెత్తకుండీలను ఏర్పాటు చేయడం జరిగింది.ఇకపై ప్రతి ఒక్కరూ రోడ్ల పక్కన చెత్త వేయకుండా చెత్తకుండీలో మాత్రమే చెత్త వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ పాలకవర్గం పేర్కొంది.గ్రామ పంచాయతీ పాలకవర్గం పారిశుధ్యంతోపాటు త్రాగునీరు, వీధి దీపాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీశెట్టి గంగ అప్పల నాయుడుతో పాటు పంచాయతీ సెక్రటరీ మొల్లేటి గంగాధర్, గ్రామ ఉపసర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ, ఆడారి అమ్మాజీ సన్యాసినాయుడు, మొల్లేటి గోవిందరావు, కాంద్రేగుల వరలక్ష్మి శ్రీనివాసరావు, భీశెట్టి నారాయణ మూర్తి, యల్లపు హైమావతి, వాకపల్లి నూకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దత్తత అవగాహన మాసం

విశాలాంధ్ర - నర్సీపట్నం రూరల్ : జాతీయ దత్తత అవగాహన మాసం కార్యక్రమంలో భాగంగా బాలసదనాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పిడి ఎన్.సూర్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న బాలసదనం భవన పరిసర ప్రాంతాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పీడీ సూర్య లక్ష్మి మాట్లాడుతూ నవంబర్ 1 నుండి 30 వరకు జాతీయ దత్తత మాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారిని చట్టపరంగా దత్తత ఇవ్వడం కోసం అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. పిల్లలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని ఈ సందర్భంగా సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జువినెల వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిపిఓ వి.శ్రీధర్, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ కె.మేరీ సువార్త , జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎమ్. రమేష్, ఐసిడిఎస్ సిడిపిఓ జి. రమణి, రక్షణ అధికారులు లక్ష్మీ, మనోహర్, రమాదేవి పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జిల్లా ఉపాధ్యక్షులు శీరంరెడ్డి సూర్యనారాయణ

విశాలాంధ్ర - గొలుగొండ : మండలంలో ఏఎల్ పురం మేజర్ పంచాయతీలో స్థానిక కళ్యాణ మండపము నందు బిజెపి పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మోడీ ఆధ్వర్యంలో దేశరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తుందని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు బిజెపి నాయకత్వం గట్టి కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా గ్రామస్థాయి నుండి బిజెపి పార్టీ బలోపేతానికై బూత్ కమిటీలను వేసి స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బిజెపి యొక్క ఉనికిని చాటాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీలో ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మెలిగి పార్టీ బలోపేతానికై అందరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గౌరీనాయుడు, జిల్లా జనరల్ సెక్రెటరీ భరత్, ఆత్మనిర్భార్ భారత్ ఇన్చార్జి మరియు జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, జిల్లా కో కన్వీనర్ వెలగ జగన్నాథం, సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ, నర్సీపట్నం టౌన్ కన్వీనర్ బోలెం అప్పన్నదొర,నర్సీపట్నం రూరల్ కన్వీనర్ నిద్ర శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు చిక్కరెడ్డి

ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సమావేశం

విశాలాంధ్ర - చోడవరం రూరల్ : చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. ఎస్.రాజు అధ్యక్షతన ఆసుపత్రి ఆవరణలో బుధవారం సమావేశమయ్యారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా దేవరపల్లి వెంకట అప్పారావు, పప్పు శీను, బొబ్బిలి ఈశ్వరరావు కొంతమంది డైరెక్టర్ లను నియమిస్తూ సమావేశంలో తీర్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులు రోగులతో ఫ్రెండ్లీగా ఉండాలని, సాధారణ ప్రజానీకానికి ఇబ్బంది లేకుండా వైద్యం చేయాల్సిందిగా సూచించారు. మౌలిక సదుపాయాలు తీసుకురావాలని, ప్రస్తుతం 30 పడకల నుండి 50 పడకలకు అభివృద్ధి చేయడానికి పై అంతస్తులో కట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. వీటికి ప్రభుత్వం నిధులు ఐదు కోట్లు రూపాయలు విడుదలైనట్లు తెలియజేశారు. వైద్య సిబ్బంది కొరత లేకుండా ప్రజానీకానికి వైద్యంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిందిగా సూపరింటెంట్ దినేష్ కుమార్ ను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, సకరు కోటేశ్వరరావు, జనసేన నాయకులు సిరిపురపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసులు దాడి

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలం లోని మంగ వరం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై ఎస్సై పురుషోత్తం ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తుల నుంచి రూ.5,490 నగదు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జి. అప్పన్న తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే 9440796106కి సమాచారం అంద జేయాలని సీఐ అప్పన్న కోరారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో సత్తా చాటిన ప్రతిభ విద్యాలయం విద్యార్థులు

విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలోని ప్రతిభ విద్యాలయంకు చెందిన అటల్ టింకరింగ్ ల్యాబ్ విభాగం విద్యార్థులు తమ ప్రతిభను చాటి మరో సారి సత్తా నిరూపించారని ప్రతిభ విద్యాలయం కరెస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఐఐటీ మద్రాస్ నిర్వహించిన "స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్" ద్వారా అందించిన ఆన్లైన్ కోర్సులను విజయవంతంగా పూర్తిచేశారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల అభ్యాసన అనుభవాన్ని మెరుగుపరచడం, శాస్త్ర, సాంకేతిక రంగాల పై ఆసక్తిని పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఐఐటి మద్రాస్ చేపట్టబడిందన్నారు. ఈ కోర్సులను పూర్తిచేసిన వారిలో ఆర్ కావ్య సిద్దిజా (ది ఫండమెంటల్స్ ఆఫ్ ఏరోస్పేస్), ఎస్.నవ్య (ఇంట్రడక్షన్ టు డేటా సైన్స్ అండ్ఎఐ), డి.హర్షిత(ఇంట్రడక్షన్ టు ఆర్కిటెక్చర్ అండ్ డిజైన్), డి కార్తిక్ (ఇంట్రడక్షన్ టు డేటా సైన్స్ అండ్ ఎఐ), జి.శరణ్య (ఇంట్రడక్షన్ టు ఇంజనీరింగ్ బయోలాజికల్ సైన్సెస్),హెచ్.చంద్రశేఖర్ (దిఫండమెంటల్స్ ఆఫ్ ఏరోస్పేస్) ఉన్నారన్నారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో విద్యార్థులకు కరెస్పాండంట్ ఆదిరెడ్డి రమణ ,డైరెక్టర్ శరత్ తేజ, సర్టిఫికెట్లుఅందించారు. విద్యార్థుల కనబర్చిన కృషి, ఆసక్తి, సాంకేతిక పరిజ్ఞానం , నిబద్ధత ప్రశంసనీయమని వారు విద్యార్థులను అభినందించారు.

రాష్ట్ర స్థాయి అండర్ -14 వాలీబాల్ పోటీలకు ఎంపికైన గుంటపల్లి విద్యార్థిని

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ద్రాక్ష వరకు రాణి రాష్ట్ర స్థాయి అండర్ - 14 వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. అలాగే అండర్ - 14 బీచ్ వాలీబాల్ పోటీలకు కూడా ఎంపికైంది. ఎంపికైన విద్యార్థిని రాణిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రామారావు, వ్యాయామ ఉపాధ్యాయులు తెనాలి రవికుమార్, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

యూటీఎఫ్ మునగపాక నూతన మండల శాఖ ఏర్పాటు

విశాలాంధ్ర - మునగపాక : మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మునగపాక ఆవరణలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన మండల శాఖ ఎన్నిక జరిగినది.ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి లక్ష్మి ఆధ్వర్యంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మునగపాక మండల శాఖ ఏర్పాటు చేయబడినది.ఈ సందర్భంగా హాజరైన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్రంలోనూ,జిల్లాల్లోను,మండలాలలో చురుకుగా ఉండి ఉపాధ్యాయుల సంక్షేమము మరియు సమస్యలపై రాజీలేని నిరంతర పోరాటం చేస్తున్నదని తెలిపారు.అలాగే ఉపాధ్యాయులపై బోధన కంటే బోధ నేతరపనుల భారం ఎక్కువగా ఉన్నదని బోధనకే సమయం కేటాయించాలని అందుకు బోధ నేతర పనులు బహిష్కరించాలని, పేద పిల్లలకు చదువు దూరం కాకుండా బోధనేతర పనులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. అలాగే 2010 కి ముందు ఉన్న ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుండి మినహాయించాలని అందుకు యుటిఎఫ్ రాష్ట్ర శాఖ జిల్లా శాఖలో నిరంతరము పోరాటం చేస్తున్నాయని అన్నారు.అదేవిధంగా ఆర్థిక బకాయిలు మరియు పిఆర్సి, ఐ.ర్.డి.ఏ బకాయిలు వంటి అంశాల గురించి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ఆర్థికపరంగా ఇబ్బందుల్లో ఉంటే అది బోధనపై ప్రభావం చూపుతోందని కాబట్టి ఉపాధ్యాయుల యొక్క ఆర్థిక ఇబ్బందులు తొలగేలా ప్రభుత్వాలు ఉపాధ్యాయుని సమున్నత స్థానంలో ఉంచాలని అన్నారు. తర్వాత ఎన్నికల అధికారిగా పాల్గొన్న లక్ష్మీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో గౌరవ అధ్యక్షులుగా టీ.అలివేలు, అధ్యక్షులుగా రేబాక రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా బండారు శంకర్,సహ అధ్యక్షులుగా పీలా ఆశ,దాడి వెంకట రామప్పరావు, కోశాధికారిగా చింతాడ వెంకటరమణ, కార్యదర్శిగా అంబటి నూతన కుమార్,జిల్లా కౌన్సిల్లర్ గా జోగా రాజేష్ ఎన్నికయ్యారు. వీరిచే యుటిఎఫ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ మండల శాఖ ఉత్సాహంగా పనిచేయాలని ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేయాలని అలాగే మండలంలో గల పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకత్వం జిల్లా కార్యదర్శి గుత్తుల సూర్యప్రకాష్, టి.అలివేలు,రేబాక రవికుమార్, పీల ఆశ,అంబటి నూతన కుమార్,బండారు శంకర్,దాటి వెంకట రామప్పరావు,చింతాడ వెంకటరమణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి దీపారాధన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు పంచకర్ల



విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ శివారు ఆదిరెడ్డి పాలెం గ్రామంలో శ్రీ సద్గురు కే. ఏ.స్వామీజీ ధ్యాన మందిరంలో డైరెక్టర్ గొంప దేముడు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్తీక పౌర్ణమి దీపారాధన మహోత్సవం కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, కర్రీ కనకరాజు, మామిడి శంకర్రావు, కోటాన అప్పారావు, గవర అప్పారావు, కర్రీ నరసింగరావు, కిల్లి వెంకట సత్యనారాయణ, తమరాన సత్యనారాయణ, పల్లి మంగరాజు, కెఏ స్వామీజీ జ్ఞాన మందిరం డైరెక్టర్లు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

గిరి ప్రదర్శనకు వెళ్తూ అదుపు తప్పి ఆటో బోల్తా

పరామర్శించిన జనసేన నియోజవర్గ ఇన్చార్జ్ రాజన్న వీర సూర్యచంద్ర

విశాలాంధ్ర - నాతవరం : అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల పార్వతీపురం గ్రామం నుండి బుధవారం ఉదయంనే అన్నవరంలో జరుగు గిరి ప్రదర్శనకు పదిమంది ఆటోలో బయలుదేరి తేటగుంట సమీపంలో ఎదురుగా వస్తున్న కుక్కను తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడడంతో ఆటోల గల ప్రయాణికులకు గాయాలు అవడంతో 108 వాహనంలో తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఈ విషయాన్ని తెలుసుకున్న నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాజానవీర సూర్యచంద్ర వెనువెంటనే నాతవరం జనసేన మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ ని తీసుకొని తుని ఏరియా ఆసుపత్రికి వెళ్లి గాయాలతో ఉన్న వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని సూపరింటెంట్ మరియు వైద్యులను అడగగా వారు వైద్యం అందించి ప్రస్తుతంప్రమాదకరంగా ఉన్న వ్యక్తులను కాకినాడ రిఫర్ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ గవిరెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
అనకాపల్లి
గురువారం 6, నవంబర్ 2025

సర్వసిద్ధి శివాలయం అర్చకుడిపై విచారణ

విశాలాంధ్ర - యస్.రాయవరం : సర్వసిద్ధి శివాలయం అర్చకుడి పై వచ్చిన ఫిర్యాదు పై దేవాదాయ శాఖ అధికారులు విచారణ చేశారు. అర్చకుడు ఆలయం లోని తలుపులు తీయకపోవడం మాట తీరు బాగోవడం లేదని దేవదాయ శాఖ అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు దీంతో దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి సాంబశివరావు గ్రామంలోని శివాలయం వద్ద గ్రామ పెద్దలు ట్రస్టీలు సమక్షంలో విచారణ చేయడం జరిగింది. అక్కడ ఉన్న అయ్యప్ప భక్తులు అర్చకుడు పై ఫిర్యాదు చేశారు సకాలంలోనే తలుపులు తీక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పడం జరిగింది. వచ్చిన ఫిర్యాదు పై విచారణ చేశానని అర్చకుడికి నోటీసులు జారీ చేస్తామని ఈవో సాంబశివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పడమట మంగరాజు ,పడమట సతీష్, గుండుబోగుల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సం. ఇంటర్మీడియట్ కంప్యూటర్ సైన్స్ ఎడ్యుకేషన్ వృత్తి విద్యా కోర్స్ చదువుతున్న తమరల రమేష్ జాతీయ స్థాయిలో కరాటే పోటీల్లో ప్రతిభ చూపి, బంగారు పథకం సాధించినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. శిరీష రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 2వ తేదీ న రవీంద్ర కాన్వెంక్షన్ హాల్ విజయవాడలో జరిగిన అస్మా కప్ 9వ జాతీయ స్థాయి ఓపెన్ కాంపిటీషన్ కుంగ్ఫు, కరాటే, టెకవండో, ఛాంపియన్ షిప్ సబ్ జూనియర్ అండర్ 16 వ ఏజ్ పోటీల్లో రమేష్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.శిరీషా రాణి, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ పి.పి.సి. హెచ్.వరప్రసాద్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది రమేష్‌కి అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని పథకాలు సాధించి, కళాశాల కి మంచి పేరు తేవాలని కోరారు.

ఆదరణ-3తో బీసీ వృత్తులకు ఊతం : శీనివాసరావు

విశాలాంధ్ర - రోలుగుంట : విజయవాడ గొల్ల పూడిలోని ఆంధ్రప్రదేశ్ బీసీ భవనంలో బుధవారం ఆదరణ-3 పథకం అమలుపై విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, బీసీ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత్ కుమారి, కార్యదర్శి సత్య నారాయణ, రాష్ట్ర స్థాయి కన్వీనర్లు, 56 కులాల చైర్మన్లు హాజరయ్యారు. రోలుగుంట మండలానికి చెందిన బీసీ సాధికారిత రాష్ట్ర కన్వీనర్ ఒనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆదరణ-3 అమలుతో బీసీ వృత్తులు బలోపేతం అవు తాయని, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. వృత్తి ఆధారిత శిక్షణలు, రుణ సదుపాయాలు అందితే మరింత మందికి లాభం చేకూరు తుందని అభిప్రాయపడ్డారు. బీసీ వృత్తుల అభ్యున్నతికి అవసరమైన విధానాలు, అమలు చర్యలపై సమావేశంలో అభిప్రాయాలను సేకరించారు.

పాడి రైతుల ఇన్సురెన్సు సొమ్ము అందజేత

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని తాళ్లపాలెం గ్రామ పాల ఉత్పత్తిదారుల సంస్థ నందు జరిగిన పాడ్ రైతుల సమావేశమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎలమంచిలి యూనిట్ ఆఫీస్ ఇ. శ్రీనివాసు చేతుల మీదుగా సంస్థలో పాలు పోస్తూ పాడి రైతుల సంక్షేమ పథకంలో గతంలో మరణించిన ఇద్దరు పాడి రైతు లైన పడాల తాతబాబు మరియు చిన్ని చంద గ్రావుల కుటుంబ సభ్యులైన నామినీలకు గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం నందు వచ్చిన ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున పాడి రైతుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ డైరీ యొక్క పలు సంక్షేమ పథకాల గురించి పాలు పెంచుటకు రైతులకి డైరీ అందిస్తున్న పాడి గేదెల కొనుగోలు గురించి మరియు సంస్థ యొక్క జమా ఖర్చులు గురించి పాల నాణ్యత గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కాయల సత్యనారాయణ, పాల సంస్థ మాజీ అధ్యక్షులు గుమ్మడి నారాయణరావు, వెటర్నరీ డాక్టర్ అభిషేక్ గ్రామ పెద్దలు పాడి రైతులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణకు అనుహ్య స్పందన

విశాలాంధ్ర - పాయకరావుపేట : రాష్ట్రంలో మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తున్నట్లు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు తెలిపారు. మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రతులను ఆ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు చిక్కాల రామారావుకు అందజేశారు. ఈ సందర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూ పేదలకు వైద్య విద్య దూరం చేసేందుకే కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ధనిశెట్టి బాబూరావు, పార్టీ మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు, తిరుమలరాజు నరసింహారాజు, పులగల రాంబాబు, బోడపాటి గోవింద్, బగ్గు వీసన్న, గంగిరెడ్డి బుజ్జి, అల్లాడ రామకృష్ణ, గొర్ల రాజు, చందక గంగారావు, రాయి సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దత్తత అవగాహన మాసం

విశాలాంధ్ర - నర్సీపట్నం రూరల్ : జాతీయ దత్తత అవగాహన మాసం కార్యక్రమంలో భాగంగా బాలసదనాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పిడి ఎన్. సూర్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న బాలసదనం భవన పరిసర ప్రాంతాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పిడి సూర్య లక్ష్మి మాట్లాడుతూ నవంబర్ 1 నుండి 30 వరకు జాతీయ దత్తత మాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారిని చట్టపరంగా దత్తత ఇవ్వడం కోసం అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. పిల్లలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని ఈ సందర్భంగా సిబ్బందికి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జువినెల వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిపిఓ వి. శ్రీధర్, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ కె. మేరీ సువార్త , జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎమ్. రమేష్, ఐసిడిఎస్ సిడిపిఓ జి.రమణి, రక్షణ అధికారులు లక్ష్మీ, మనోహర్, రమాదేవి పాల్గొన్నారు.

ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - నర్సీపట్నం రూరల్ : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 19 వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలను నర్సీపట్నంలో ఘనంగా నిర్వ హించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి ఏ.ఖాదర్, అనకాపల్లి జిల్లా పీబిజెఏ ఉపాధ్యక్షులు ఎంవి రమణ ఆధ్వర్యంలో టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సీపట్నం టౌన్ సిఐ గోవిందరావు, ఎస్ఐ రమేష్ హాజరయ్యారు. టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో యూనియన్ నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్. త్రిమూర్తులు, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి.ప్రసాద్‌తత, సీనియర్ జర్నలిస్టు రఫీ, రిపోర్టర్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు

విశాలాంధ్ర - పాయకరావుపేట : జాతీయ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో బెస్త కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్ తో పాటు డైరెక్టర్లను సన్మానించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు తెలిపారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ దేశంలో 20 రాష్ట్రాలలో సంఘం కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా మత్స్యకారుల సమస్యలపై పోరాటాలు చేస్తున్నామన్నారు. మత్స్యకారులకు సేవ చేసే వారికి మండల, జిల్లా స్థాయి పదవులు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిశీలించి, వాటి పరిష్కార దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, 14 ఉప సంఘాల వారికి ఒకేలా సేవలదించాలని కమిటీ సభ్యులను కోరినట్లు అప్పలరాజు తెలిపారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి

విశాలాంధ్ర - యస్.రాయవరం : కార్తీక మాసం పౌర్ణమి కావడంతో శివాలయాలు భక్తులతో కిటకిట్లాడాయి. బుధవారం ఉదయం నుంచి భక్తులు ఉపవాసం దీక్ష చేసి సాయంత్రము పౌర్ణమి వేల శివపార్వతులకు పూజ చేసి కేదారేశ్వర వ్రతం చేయడం జరిగింది. ఎస్.రాయవరం బుగ్రేశ్వర స్వామి సర్వసిద్ధి, పెద ఉప్పలం తదితర గ్రామాల శివాలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. జ్వాలాతోరణం కార్యక్రమం జరిగింది.

స్వయం భూ గౌరీశ్వరాలయం వద్ద భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం స్వయంభు గౌరేశ్వరాలయ వద్ద బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్రాంత తహసిల్దార్, స్వర్గీయ ఈమని నరసింహమూర్తి, అన్నపూర్ణమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో శివాలయం నందు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంను ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ గూనూరు సురేష్, ఈవో ఎస్.వి .వి సత్యనారాయణమూర్తి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, గునూరు పెదబాబు, సురవరపు రమేష్, నేమాల హరి, దాతల కుటుంబ సభ్యులు, శంకరుని సేవకులు తదితరులు పాల్గొన్నారు.

ఏపిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : ఏపిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుచ్చయ్యపేట మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (%ూరాఔజీఖీ%) 19వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూనియన్ నాయకులు శరగడం రాజు, ఉండా తాతారావు చేతులు మీదుగా రోగులకు పండ్లు , రొట్టెల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో %ూరాఔజీఖీ% చోడవరం ప్రెస్ క్లబ్ సభ్యులు కొత్తూరు వాసు, మీసాల మోహన్, శానబోయిన గోవింద, అల్లం గోవింద, వియ్యపు గోవింద, వి. నాగేశ్వరరావు, కరణం దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

రూ.4 కోట్లతో కింతలి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల మండలంలో కింతలి గ్రామంలో నాలుగు కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్‌ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట తొలి సంతకం మెగా డీఎస్ ఇచ్చారని, అదే విధంగా స్త్రీలకు శ్రీశక్తి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం రైతులకు అన్నదాత సుఖీభవ వంటి హామీలు అమలు చేసామని ఆయనన్నారు. త్వరలోనే గ్రామంలో 24 గంటలు కరెంటు రైతులకు 9 గంటలకు కరెంటు ఇస్తామన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి నియోజవర్గానికి మరొక సబ్ స్టేషన్ మంజూరు చేయమని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి తప్పకుండా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ చిరంజీవి నాయుడు స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు సిఎండి పృథ్వీరాజ్ ఏఈ డిఈ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు, ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్, కింతలి కోపరేటివ్ అధ్యక్షులు ఉందూరు దేముడు, సర్పంచ్ మైచర్ల భవాని, ఎంపీటీసీ మైచర్ల సన్యాసినాయుడు, మాడుగుల జనసేన పార్టీ అధ్యక్షులు శివాజీ, గ్రామ శాఖ అధ్యక్షులు మజ్జి బాబ్జి, మండలంలో వివిధ గ్రామాల నుండి ఎంపీటీసీలు, సర్పంచులు కోపరేటివ్ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు మహిళలు వివిధ డిపార్ట్మెంట్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాడి వేడిగా చోడవరం మండల సర్వసభ్య సమావేశం

- ప్రజాప్రతినిధుల ప్రశ్నలకు సమాధానాలు కరువు
- అక్రమ గ్రావెల్ తవ్వకాలపై సమాధానమివ్వని తహసిల్దార్

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం మండల పరిషత్తు సమావేశ మందిరంలో ఎం.పి.పి. గాడి కాశమ్మ, ఎం.పి.డి.ఓ. ఆంజనే యులు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం సమాధానాలు లేని ప్రశ్నలతో వాడి వేడిగా కొనసాగింది. అంకు పాలెం, శ్రీరామపట్నం గ్రామాల్లో జనజీవన్ మిషన్ పథకంలో తాగునీటి పైపులైన్లు సరిగా లేవని, త్రాగునీటికి ప్రజలు మహిళలు నిత్యం పలు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ నాగులాపల్లి రాంబాబు పంచాయతి రాజ్ ఏ.ఈ నిలదీశారు. గ్రామాల అభివృద్ధికి మిర్చించే ప్రభుత్వ నిధులు స్థానిక సర్పంచులు ఎంపీటీసీ ప్రజాప్రతినిధుల తీర్మానాలుతో చేయాల్సిందిగా కోరారు. బెన్నవోలు కొండపై కొందరు అక్రమార్కులు అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారని సుమారు రెండు ఎకరాల్లో గ్రావెల్ తవ్వకాలు జరిపినట్లు సర్పంచ్ మూడెడ్ల శంకర్రావు తహసిల్దార్ రామారావు దృష్టికి తీసుకురాగా సమాధానమివ్వకుండానే తహసిల్దారు నిష్క్రమించారు. ప్రజా ప్రతినిధులు నిర్వహిస్తున్న పలు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండానే తూతూ మంత్రంగా సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బయిన ఈశ్వరరావు, జడ్పిటిసి మారిశెట్టి విజయ శ్రీకాంత్, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

దేవిపురంలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సబ్బవరం : జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం సబ్బవరం మండలం దేవీపురం లో విశ్వావసు కార్తీక పౌర్ణమి మహా పుణ్యదినాన్ని పురస్కరించుకుని, శివాలయము లోను, దక్ష వాటిలోనూ మహా శివునికి పంచామృతాభిషేకాలు స్వహస్తాలతో నిర్వహించారు. రుద్రాధ్యాయాలతో ప్రాంగణం మారు మ్రోగి పోయింది.ప్రాంగణ ఆగ్నేయ దిక్కులోనున్న హెూమశాలలో గురు పరంపరలో తర్ఫీదు పొందిన శ్రీమతి జి. శాంతి శ్రీ గణపతి సహిత రుద్ర హెూమం నిర్వహించారు. అందరూ శివ ఆశీర్వాదాన్ని అందుకొని తమ అదృష్టానికి ఆనంద పరవశు లయ్యారు అని గురుమాత శ్రీమతి అన్నపూర్ణమ్మ తెలియ జేశారు. సమాంతరంగా శ్రీయంత్ర మహా మేరు లోనున్న శ్రీ సహస్రాక్షీ రాజా రాజేశ్వరీ అమ్మవారికి పంచామృత అభిషేకం, నూతన వస్త్ర ఆభరణ అలంకరణ వైభవం గా జరిగింది. ఈ ఏర్పాట్లు అన్ని దేవిపురం నిర్వాహకులు కందర్ప ప్రభాకర్ పర్యవేక్షణలో నిర్వహించారు

సర్వే పనులు పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

విశాలాంధ్ర - పాయకరావుపేట : పోలవరం కాలువ బ్లాస్టింగ్ వల్ల ఇళ్లకు జరిగిన నష్టంపై రెవెన్యూ అధికారులు చేస్తున్న సర్వేను తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. పోలవరం కాలువ బ్లాస్టింగ్ వల్ల తమ ఇళ్లు దెబ్బతింటున్నాయని ఆ ప్రాంత వాసులు ఇటీవల హెూం మంత్రి వంగలపూడి అనిత నిర్వహించిన ప్రజా దర్బార్ లో ఫిర్యాదు చేశారు. హెూం మంత్రి ఆదేశాల మేరకు అధికారులు పోలవరం కాలువ తవ్వకాలు జరిగే సమీప ప్రాంత కాలనీలో రెవిన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు, మండల ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, పెదిరెడ్డి చిట్టిబాబు, పెదిరెడ్డి శ్రీను, గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, పల్లా విలియం కేరి, జూరెడ్డి ప్రసాద్, గొల్లపల్లి నాగు, రాజాన ఆది, వేములపూడి అప్పారావు, ఎమ్మిలి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ సాంప్రదాయ సనాతన ధర్మం పాటించాలి

డాక్టర్ కృష్ణ చరణానంద భారతీ స్వామి

విశాలాంధ్ర - సబ్బవరం : ప్రతి ఒక్కరూ హిందూ సాంప్రదాయ సనాతన ధర్మం పాటించినప్పుడే సర్వ సమాజం సుఖ సంతోషాలతో ఉంటుందని శ్రీ యజ్ఞ వల్క్య రాజాశ్రమపీఠాధిపతులు,భారతీయ ధర్మపరిషత్ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కృష్ణ చరణానంద భారతీ స్వామి అన్నారు. మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ శివారు ఆదిరెడ్డి పాలెం గ్రామంలో బుధవారం డైరెక్టర్ గొంప దేముడు ఆధ్వర్యంలో సద్గురు కే ఏ స్వామీజీ జ్ఞాన మందిరంలో జరిగిన కార్తీక పౌర్ణమి దీపారాధన మహెూత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మోక్షం పొందాలంటే బంధాలు వీడాలని, బంధం వీడకపోతే మోక్షం కలగదని అన్నారు. ఈ సందర్భంగా హిందూ సాంప్రదాయ సనాతన ధర్మారం పై ప్రవచనాలు భక్తులకు అందించారు. బుధవారం ఉదయం 6 గంటల నుండి అఖండ జ్యోతి ప్రజ్వలన చేసి గురు గీత పారాయణం, గురు పూజ, శ్రీ గురుదేవుల పల్లకి ఉరేగింపు, గాయత్రి యజ్ఞము - పూర్ణాహుతి, అలాగే సాయంత్రం నాలుగు గంటల ల నుండి కార్తీక దీపోత్సవం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గండి దేముడు(మేస్త్రి), సబ్బవరపు పైడమనాయుడు, సింగంపల్లి నాగరాజు, కామిరెడ్డి లక్ష్మి,సింగపల్లి అమ్మోరు, తులసీదాస్ నీలకంఠం, అనిల్, గ్రామ పెద్దలు ఆదిరెడ్డి పోతురాజు, కోటాన అప్పారావు, ప్రతిభ కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ గురు సేవకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

లక్షదీపారాధనతో మృత్యుంజయాలయం ప్రకాశించిన రాత్రి

విశాలాంధ్ర - రోలుగుంట : కార్తీకమాస శోభలో రోలుగుంట విశాలాక్షి కాశీ విశ్వేశ్వర మృత్యుంజయాలయం బుధవారం రాత్రి వెలుగుల మహెూత్సవంగా రూపుదిద్దుకుంది. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన లక్షదీపారాధన ఘనంగా జరిగిన ఈ వేడుక భక్తుల హృదయాలను ఆనందంతో నింపింది. కోనేటి ప్రాంతం నుంచి కొండ చివరి వరకూ వెలిగించిన దీపాలు అపూర్వ దృశ్యాన్ని సృష్టించి దర్శనార్థులను ముగ్ధులను చేశాయి. వెలుగులతో నిండిన దారులు, గిరి శిఖరాలు దివ్య క్షేత్రంగా మెరిశాయి. సాయంత్రం నుంచే భక్తుల రద్దీ ప్రారంభమై రాత్రి వరకు కిటకిటలాడింది. రోలుగుంటతో పాటు పరిసర గ్రామాల నుండి కుటుంబాల సమేతంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. వేదఘోషలు, శంకనాదాలు, మేళతాళాల సప్తస్వరాలు ఆలయ వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా మార్చాయి. మహిళలు పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. శివలింగం తదితర ఆకారాల్లో వేసిన రంగవల్లుల్లో వెలిగించిన ప్రమిదలు అందరి చూపులను ఆకర్షించాయి. ఈ సందర్భంగా అర్చకులు శ్రీనివాస్ ఘంటానాదాల మధ్య రుద్రాభిషేకం, లఘు శివార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం అనంతరం గంధ, ధూప, దీప, నైవేద్యాలతో శివార్చన జరగగా అనేక మంది భక్తులు కోటికామేశ్వరుని నామస్మరణలో పాల్గొని భక్తి భావంతో తలమునకలయ్యారు. ఆలయం దివ్యస్వరూపంతో కాంతులీనుతూ పవిత్రతను చాటింది. లక్షదీపాల వెలుగులో మృత్యుంజయాలయం ఆధ్యాత్మిక వైభవంతో నిండిపోయిందని ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి చిన్నారావు స్వామీ పేర్కొన్నారు. కార్తీకమాసంలో దీపారాధనకు ఉన్న ప్రాముఖ్యతను వివరించిన ఆయన.. లక్షదీపారాధన కుటుంబ సౌఖ్యం, పాప పరిహారం, శాంతి, ఐశ్వర్యం కలిగించే పావన కార్యక్రమం. దీపం ఒకొకటి మన ఆత్మలోని చీకట్లను పోగొట్టి సన్మార్గానికి నడిపిస్తుందనే తత్వానికి ప్రతీక అన్నారు. ప్రజలు తరతరాలుగా ఈ మహెూత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నారని తొందరగా చెప్పారు. దీపోత్సవంలో చిన్నారులు, యువతులు, వృద్ధులు సమంగా పాల్గొని దేవుని అనుగ్రహాన్ని కోరుకున్నారు. శివుని కటాక్షం లభించాలని కొందరు సంకల్ప దీపాలు వెలిగించారు. కొండపై నుంచి కిందికి వరకూ వెలగిన దీపాలు భక్తుల మనసులను భక్తిభావంతో నింపగా ఆ దృశ్యం ఆ భూమిని పవిత్రక్షేత్రంగా మార్చింది. ఈనెల 18న పార్వతీ

పరమేశ్వరుల కళ్యాణం వైభవంగా జరపనున్నట్టు ఆలయ ప్రచారకర్త పిల్లి శ్రీను తెలిపారు. ఈ పవిత్ర మంగళకార్యంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. బుధవారం రాత్రి జరిగిన ఈ లక్షదీప మహెూత్సవం రోలుగుంటలో ఆధ్యాత్మిక జాతరలా కనిపించింది. వెలుగులు, భక్తిజనాల ఉత్సాహం కలసి ఈ పుణ్యక్షేత్రాన్ని కాశీ ధామంలా మార్చాయి.